జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 08-10-2025 పేజీలు : 12



# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.

మిగతా 6లో...




# హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

## బీసీ రిజర్వేషన్ల భవితవ్యం నేడు తేలనుంది


కరీంనగర్, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా రేపటినుంచి నోటిఫికేషన్ వెలువడనుంది. అయితే బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు నేడు వెలువరించబోయే తీర్పు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ తీర్పు ఆధారంగానే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కేటాయింపు అమల్లో ఉంటుందా లేక మార్పులు వస్తాయా అన్న అనుమానం అందరిలోనూ నెలకొంది.

మిగతా 11లో...

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల చిచ్చు..

- పోటీ చేస్తే చంపుతానని బెదిరింపులు
- బైక్ ను ధ్వంసం చేసిన దుండగులు





9

- ఏసీబీకి చిక్కిన ఇద్దరు డ్రగ్ కంట్రోల్ అధికారులు,ఓ ప్రైవేట్ వ్యక్తి
- రూ.20 వేల లంచంతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత
- డ్రగ్ కంట్రోల్ లో లంచమిస్తేనే పనులు
- ఏసీబీకి పట్టుబడుతున్న మారని వైనం



4

# లంచం..లంచం..

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం

**బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల బకాయిలు విడుదల చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**



**జమ్మికుంట, అక్టోబర్07 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివే 25వేలకు పైగా విద్యార్థులకు సంబంధించిన 180 కోట్ల బకాయిలు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవడం వల్ల పేదా విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉందని వేంటనే బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను పాఠశాలలకు రావద్దని వారికి లెటర్లు రాసారని దీంతో 25 వేలకు పైగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పాఠశాలలకు రాకుండా ఇంటికాడ ఉండే పరిస్థితి వచ్చిందని, ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని, అందాల పోటీలకు, పక్క రాష్ట్రాల్లో ప్రకటనలకు ఉన్న నిధులు పేద విద్యార్థుల చదువులకు లేవా అని?, రాష్ట్రంలో 238 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉన్నాయని, వాటిలో సుమారు 7 వేల మంది ఎస్టీ, 23 వేల మంది ఎస్సీ విద్యార్థులు చదువుకుంటున్నారు. డే స్కాలర్స్ స్టూడెంట్స్ కి ఏటా రూ.28 వేలు, రెసిడెన్షియల్ విద్యార్థులకు రూ.42 వేల చొప్పున ఆయా స్కూల్స్ కి ప్రభుత్వం ఫీజులు చెల్లించాలని అన్నారు. 2023-24 నుంచి ఇప్పటివరకూ ఈ స్కీం కింద చెల్లించాల్సిన స్టూడెంట్స్ ఫీజులు ప్రభుత్వం చెల్లించలేదని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా రూ.180 కోట్ల బకాయిలు పేరుకు పోయాయని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య కమిటీ చెబుతోందని అన్నారు. కమిటీ సభ్యులు సమావేశం పెట్టుకొని స్టూడెంట్స్ నీ పాఠశాలకు అనుమతించకూడదని నిర్ణయించాయి. ఈ మేరకు అన్ని స్కూల్స్ తరపున ఒకేసారి పేరేంట్స్ కి లెటర్స్ పంపించాయని దీంతో పేద విద్యార్థులు వారి తల్లితండ్రులు అయోమయానికి గురి అవుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని కనీసం విద్యార్థుల ఫీజులు కూడా చెల్లించలేకపోవడం దుర్మార్గమని, పేద విద్యార్థుల చదువులతో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు మొత్తం విడుదల చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

# ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి



**జమ్మికుంట, అక్టోబర్07 ( ప్రజాజ్యోతి ):** ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పంజాల సాగర్ (45) మంగళవారం గూడ్స్ రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడు శాయంపేట గ్రామంలో కిరాణం షాపు, ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు . మంగళవారం ఇంటి నుండి ద్విచక్ర వాహనం పై కిరాణం సామాను తీసుకొని వస్తూ, ధర్మారంలో వరి కోసేందుకు అర్వెస్టర్ గిరాకీ కోసం చూసి వస్తానని తెలిపి వెళ్లాడని తెలిపారు. ఈ క్రమంలో ధర్మారం శివారులో ఎఫ్ సి ఐ సమీపంలోని పొలం చూసి రైలు ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు డీ కొని మృతి చెందాడని తెలిపారు. మృతినికి భార్య మంజల, కూమారుడు అరుణ్ కుమార్ ఉన్నారు.రామగుండం రైల్వే పోలీస్ అధికారి గంగారపు తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**ధర్మారం,అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని కొత్తూరు గ్రామంలో వాల్మీకి బోయ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక వాల్మీకి బోయ కమిటీ హాలు వద్ద నుండి కొత్తూరు ప్రధాన రహదారి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వాల్మీకి బోయ కమిటీ హాలు వద్ద వాల్మీకి చిత్రం పటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి బోయ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ మాట్లాడుతూ.. కొత్తూరు గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పెద్దపల్లి జిల్లాలోనే వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఎక్కడ నిర్వహించలేదని అన్నారు. వాల్మీకి బోయలు పుట్టుకతోనే ఎస్టీలుగా ఉన్నారని,రాజకీయ కుట్రలో భాగంగానే మన బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చడం లేదని అన్నారు.మన కులవృత్తి అయిన వేటను ప్రభుత్వం నిషేదించింది కాబట్టే మనకంటూ ఒక వృత్తి లేకుండా పోయిందని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికైనా బోయ కులస్తులైన యువత ముందుకు వచ్చి ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ప్రభుత్వంపై పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు,కుల పెద్దలు,మహిళలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**జమ్మికుంట, అక్టోబర్07 ( ప్రజాజ్యోతి ):** ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భారత దేశమని, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ వాల్మీకి గొప్ప రచయిత అని, ఒకప్పుడు దొంగ నుండి, రచయితగా మారిన గొప్ప వాడని, అయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే.ఏ.వో రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్ , సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, వార్డు ఆఫీసర్లు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రూప్-2 ఫలితాల్లో 143 ర్యాంకు సాధించిన మహేష్ గౌడ్ ను సన్మానించిన మంథని సీఐ రాజు




**మంథని, అక్టోబర్ 07**

ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ టిజిపిఎస్సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో 143 ర్యాంక్ సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా మంగళవారం మంథని పోలీస్ స్టేషన్ లో మంథని సీఐ రాజు మహేష్ గౌడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహేష్ పేద కుటుంబం నుండి వచ్చి చదువులో సత్తా చాటుతున్నాడని, అతనిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కూడా చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం మహేష్ సూపరింటెండింగ్ ఇంజినీర్ పెద్దపల్లి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా గ్రూప్ 3 ఫలితాల్లో 21 ర్యాంకు సాధించాడు. ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రిపరేషన్ సమయంలో మార్గదర్శి గా ఉన్న మహావాది సతీష్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

## హనుమాన్,సాయి భజనమండలికి టీటీడీ ఆహ్వానం



**చొప్పదండి ,అక్టోబర్ 7( ప్రజా జ్యోతి)** టీటీడీ వారి అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా చొప్పదండి హనుమాన్ ,సాయి భజన మండలికి ఆహ్వానం పంపారు. ఇందులో భాగంగా గురువారం హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనాలని టీటీడీ కోరింది. మంగళవారం భజన మండలి సభ్యులు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. వెళ్లిన వారిలో మండలి సభ్యులు పిట్టల రఘు , దండే లింగన్న, గాజుల రాజకుమార్, చీకట్ల లచ్చయ్య, దూస రాము ,పూదరి లస్మయ్య, నారాయణ ,మంచికట్ల విట్టల్, చంద్రారెడ్డి కొక్కుల వెంకన్న ,చిలుకూరు లక్ష్మీ రాజం తదితరులు ఉన్నారు. వీరికి దూస లక్ష్మీ నరసయ్య, హనుమంత రెడ్డి, దండే కొమురయ్య వీడ్కోలు పలికారు.

## అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పాటుపడాలి

**కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 7**

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల రెడ్డి ఫంక్షన్ హాల్లో సోమవారం రోజున బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు గెలుపు పై కార్యకర్తలతో నాయకులతో సమీక్షించారు ఎవరికి టికెట్లు వచ్చినా వారి గెలుపే ప్రధానంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ షకీనాపల్లి శంకరాచారి కాసగొని నిర్మల ముల్కోజు వెంకటేశ్వర్లు చల్ల చంద్రమౌళి రాగుల రాజ్ కుమార్ ఎండి రఫీక్ రాజయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుక

కరీంనగర్ క్రైం,అక్టోబర్ 07,ప్రజాజ్యోతి:




మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించుకుని కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ హాజరైమహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి కేవలం కవి మాత్రమే కాదని ఆయన ఒక యుగ పురుషుడని కొనియాడారు.ఆయన రచించిన 'రామాయణం' సత్యం,నీతి, ధర్మం, కర్తవ్యం వంటి మానవ విలువలకు అద్దం పడుతుందని తెలిపారు.సమాజంలో సత్యం, న్యాయం,సమానత్వం స్థాపనకు వాల్మీకి ఆశయాలే మనకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్ కుమార్,కమీషనరేట్ కార్యాలయ అధికారులు, సూపరింటెండెంట్ లు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## ముస్తాబాద్ లో కమనీయంగా శివకేశవుల రథోత్సవం

ముస్తాబాద్ అక్టోబర్ 7:( ప్రజా జ్యోతి )



ముస్తాబాద్ మండల కేంద్రంలోని శివకేశవుల ఆలయంలో బ్రహ్మోత్సవ రథోత్సవాలు ఘనంగా జరిగాయి ఆలయ చైర్మన్ మిడిదొడ్డి సీరయ్య అర్చకులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిఇంచారు ఈ సందర్భంగా భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులు కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు అనంతరం గోవింద నామస్మరణల మధ్య పురవీధులుగా మంగళవారం రథోత్సవాలు రంగ రంగ వైభవంగా మహిళా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ శర్మ పార్థసారథి, కమిటీ చైర్మన్ మిడిదొడ్డి సీరయ్య అర్చకులు రఘునాథ్ చారి కృష్ణ నర్సింలు వెంకటరాజు రెడ్డి అగుల్ల రాజేశం బండారి సత్తయ్య సద్ది మధు తదితరులు పాల్గొన్నారు..

## అన్నదాతను నిండా ముంచుతున్న వర్షాలు

**నేల వాలిన వరి పంటలు - నల్లబడుతున్న తెల్ల బంగారం**

**ఆందోళనలో అన్నదాతలు**

కోనరావుపేట: అక్టోబర్.07(ప్రజా జ్యోతి)



అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయానికి అకాల వర్షాలతో నిండాముని గిపోతున్నాయి. దీంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయి ఆందోళన చెందుతున్నారు. కోనరావుపేట మండల వ్యాప్తంగా గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలకు కోతకు వచ్చిన వరి పంటలు నేలవాలాయి. పత్తి పంటలు వర్షానికి పూర్తిగా నల్లబడిపోయింది.దీంతో రైతులు తమ పత్తి,వరి పంటలు చేతుకందే సమయానికి వర్షాలతో తీవ్రంగా నష్టపోయి పెట్టుబడి కూడా వచ్చేలా లేదని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.మండలంలోని నాగారం గ్రామానికి చెందిన దుంపటి నాగరాజు అనే రైతుకు చెందిన వరిపంట సుమారు 2 ఎకరాల్లో నేలవాలి తీవ్రంగా నష్టపోయానని,ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని అన్నదాతలు వేడుకుంటున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన దళిత నాయకులు



జమ్మికుంట, అక్టోబర్07 ( ప్రజాజ్యోతి ):

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఓ మీడియా సమావేశంలో సహచర మంత్రిపై మరో మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపై దుమారం చెలరేగుతోంది. ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై నిరసనల ప్రారంభం అయ్యాయి. "దున్నపోతు" అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఫుటేజీ కాస్తా వైరల్ అయింది. మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ తెలుపాలని జమ్మికుంట పట్టణంలో దళిత నాయకులు డిమాండ్ చేశారు.. సోమవారం ఓ మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాద లేకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అని దుర్భాషలాడడం రాష్ట్ర దళిత జాతిని కించపరచినట్లేనని మండిపడ్డారు. బుధవారం జమ్మికుంట గాంధీ చౌరస్తా లో చేసే నిరసన కార్యక్రమం కి సిఐ రామకృష్ణ గౌడ్ వద్ద అనుమతి కి వినతిపత్రం అందజేశారు. జమ్మికుంట పరిసర ప్రాంతాల్లోని దళిత నాయకులందరూ హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మోలుగు దిలీప్, మంద రాజేష్, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, కోలుగూరి నరేష్, ఎల్లపల్లి నాని, బండారి ప్రశాంత్, జక్కె ప్రేమ్, ఎర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చలు

కొనరావుపేట: అక్టోబర్.07(ప్రజా జ్యోతి)

కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికలపై జోరుగాచర్చ జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రధాన పార్టీలన్నీగెలుపు అభ్యర్థులపై దృష్టి సారించాయి.పక్కాగా గెలిచే గెలుపు గుర్రాలపై ప్రధానపార్టీలు అన్వేషణలో తలమునకలయ్యాయి.ప్రజల మద్దతు ఉన్న అభ్యర్థులను బరిలోనిలిపి గెలిపించుకోవాలని చూస్తున్నారు. మండలంలో తటస్థంగా ఉన్న నాయకులనుతమ తమ పార్టీలో కలుపుకొని గెలుపు దిశగా ప్రయత్నించాలని మండలంలో ఉన్న మూడు ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.-ఈసారి సానుభూతికి ఓట్లకు నో ఛాన్స్ఎన్నికల సంఘం గతానికి భిన్నంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోరాజకీయ నాయకుల్లో అయోమయం నెలకొంది. గతం లాగా ఒకే ఎన్నికల నోటిఫికేషన్ అయితే ఎంపీటీసీ, లేదాసర్పంచ్ వార్డు సభ్యులు అభ్యర్థులు పోటీ చేసి ప్రజాబలం ఉన్న పార్టీ అభ్యర్థులు దాదాపు గెలుపు అంచులోకి వచ్చిఓడిపోయిన అభ్యర్థులు మరో నోటిఫికేషన్ చాన్సు ఉండటంతో మొదటిసారి ఓడిపోయిన అభ్యర్థులు రెండవ నోటిఫికేషన్లోప్రజల మద్దతు కూడగట్టుకొని సానుభూతి ఓట్లు సంపాదించి గెలిపించుకునేవారు. కానీ ఈసారి సానుభూతిఓట్లకు ఛాన్స్ లేకుండా ముందుగానే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికలు నిర్వహించి, వెంటనే సర్పంచ్ ఎన్నికలునిర్వహించనున్నారు.



తద్వారా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సానుభూతి ఓట్లు పడే అవకాశం లేకుండాపోయింది. గతంలో సర్పంచిగా ఓడిపోయిన అభ్యర్థులు మళ్లీ ఎంపీటీసీగా గెలిచి సానుభూతి ఓట్లు పొందిగెలిచేవారు. ఎంపీటీసీగా ఓడిపోయిన అభ్యర్థులు సర్పంచులుగా గెలిచేవారు. ఈసారి అటువంటి అవకాశాల లేనందువల్ల పోటీ చేసే అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. ఏదేమైనా ఈసారి స్థానిక సంస్థలు ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి.

# వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం

## - ఎంపీఓ దేవరకొండ ఉమేష్



రామగిరి,, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :

వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని ఎంపీఓ దేవరకొండ ఉమేష్ అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ దేవరకొండ ఉమేష్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమేష్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు సన్మార్గ జీవనానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆయన బోధనలు సమాజంలో సత్యం, ధర్మం, న్యాయం విలువలను పునరుద్ధరించాయని తెలిపారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ షరీఫ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంచం..లంచం

- ఏసీబీకి చిక్కిన ఇద్దరు డ్రగ్ కంట్రోల్ అధికారులు,ఓ ప్రైవేట్ వ్యక్తి
- రూ.20 వేల లంచంతో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత
- డ్రగ్ కంట్రోల్ లో లంచమిస్తేనే పనులు - ఏసీబీకి పట్టుబడుతున్న మారని వైనం



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 07,ప్రజాజ్యోతి:** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి,లంచగొండి తనం పేట్రేగిపోతోంది.ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని కీలక శాఖల్లో రోజు రోజుకి లంచాల దందా పెరుగుతూనే ఉంది డ్రగ్ కంట్రోల్ ,రెవెన్యూ , రిజిస్ట్రేషన్ , వాణిజ్య పన్నుల, పంచాయతీరాజ్ , పురపాలక , వైద్యారోగ్యశాఖ , పోలీస్ , రవాణా,విద్యుత్ ఇలా ప్రతి శాఖలో అవినీతి సర్వసాధారణంగా మారింది,ప్రతి ఫైలుకు ఓ రేటు నిర్ణయించి ముక్కు పిండి వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి .అవినీతి , అక్రమాలకు పాల్పడే అధికారులు,ఉద్యోగుల పై అవినీతి నిరోధక శాఖ అధికారులు నిరంతరం దాడులు నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖల్లో అవినీతి సర్వసాధారణంగా మారిందని చెప్పుకోవచ్చు, మొత్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం ఇస్తేనే గాని పనులు జరగని పరిస్థితులు నెలకొన్నాయి,డ్రగ్ కంట్రోల్ శాఖ కార్యాలయంలో కొందరు అధికారులు ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి లంచాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి,మంగళవారం కరీంనగర్ లోని డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను,ఒక ప్రయివేటు వ్యక్తిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.కరీంనగర్ ఏసీబీ డీఎస్పి పోతుల విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ లోని ఓ మెడికల్ షాపు రెన్యువల్ కోసం దరఖాస్తుదారుడి వద్ద నుంచి రూ.20 వేల లంచాన్ని డ్రగ్ కంట్రోల్ శాఖ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ మర్యాల శ్రీనివాసులు,డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ్ లు డిమాండ్ చేశారు,అయితే వీరు లంచాలను వసూలు చేయడానికి ఓ ప్రైవేటు వ్యక్తిని అసిస్టెంట్ గా నియమించుకున్నారు, మంగళవారం దరఖాస్తుదారుడి వద్ద నుండి ప్రైవేటు వ్యక్తి పుల్లూరి రాము రూ.20 వేల లంచాన్ని తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు, ఇద్దరు అధికారులతో పాటు ప్రైవేట్ వ్యక్తిని ఏసీబీ అధికారులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.వీరిని కరీంనగర్ కోర్టులో ప్రవేశపెట్టామని ఏసీబీ డీఎస్పి పి.విజయ్ కుమార్ తెలిపారు,

**సమాచారం అందిస్తే చాలు ...**

**పి.విజయ్ కుమార్,ఏసీబీ డీఎస్పీ,కరీంనగర్,**

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగినా, అధికారులకు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన తమకు సమాచారం అందిస్తే చాలు తగిన చర్యలు తీసుకుంటాం ప్రభుత్వ ఉద్యోగులచే ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా ఏసీబీ అధికారులను సంప్రదిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం కేసులు నమోదు చేయడంతో పాటు బాధితుడి సమస్యలను పరిష్కరించే దిశగా సహకరిస్తాం.ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించవచ్చు,

# ఆటో డ్రైవర్ల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ సర్కార్

**మాజీ మంత్రి కేటీఆర్ ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**రంగుల ప్రపంచం చూపిన కాంగ్రెస్**

**నీ గురువు చంద్రబాబు నాయుడు చూసి బుద్ధి తెచ్చుకో రేవంత్ రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)** రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక 93 మంది ఆటో డ్రైవర్ల ఉపాధి లేక ఆత్మహత్య చేసుకుని చనిపోయారని వారి జీవనోపాధి దెబ్బతీసిన సీఎం రేవంత్ రెడ్డి పక్క రాష్ట్రంలోని సీఎం నారా చంద్రబాబు నాయుడు చూసి బుద్ధి తెచ్చుకో అన్నారు. మంగళవారం సాయంత్రం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో మంగళవారం సాయంత్రం సిరిసిల్ల ఎమ్మెల్యే తారక రామారావు వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన నాంపల్లి సతీష్ ఆటో డ్రైవర్ గత ఆరు నెల నుండి ఆటో నడవక అప్పుల బాధతో ఫైనాన్స్ వాయిదాలు కట్టలేక గత మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న గా అతన్ని ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స జరుగుతుంది అతనిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటు నుండి నేటి వరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకొని మరణించారు .రాష్ట్రంలో లక్షలాది మంది ఆటో డ్రైవర్లు కుడి ఎడమ సతీష్ అనుభవిస్తున్న బాధలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల హామీలు ఆటో డ్రైవర్లకు అరిచేతిలో వైకుంఠం చూపి ఆటోలో చాలాన్లపై 50% మాఫీ చేస్తాం. నెలనెలా 1000 రూపాయలు ఇస్తాం. సంవత్సరానికి 12,000 తగ్గకుండా ఇస్తామని నేటి వరకు నయా పైసా ఇవ్వకుండా రంగుల ప్రపంచాన్ని చూపించారు . బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ఆటో డ్రైవర్లకు 5 లక్షల ఇన్సూరెన్స్ ను అక్టోబర్ నెలలో కట్టాల్సి ఉండగా ఈ దుర్మార్గమైన ప్రభుత్వం వారికి కట్టక వారి జీవితాలతో ఆటాడుతుందని గత ప్రభుత్వ అమలు చేసిన దాన్ని చేయకుండా అసూయతో నిలిపివేశాడని దాని ద్వారా ఆటో డ్రైవర్ల ప్రాణాలతో చెలగాడుతున్నాడని అవసరమైతే ఐదు లక్షల పది లక్షల పెంచి నిబద్ధతను చాటుకోవాలని ఇతపలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వము ఆటో డ్రైవర్లకు 12,000 ఇస్తామని ఇవ్వలేదు ఆంధ్ర ప్రదేశ్ లో టిడిపి చంద్రబాబు దసరా కానుకగా 15000 ఇచ్చి తన నిబద్ధతను చాటుకున్నాడు ఇకనైనా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి అభ్యున్నతి కృషి చేయాలని డిమాండ్ చేశారు. మహిళా ఫ్రీ బస్సు పథకానికి మేము వ్యతిరేకం కాదు, మరిన్ని బస్సులు సమకూర్చి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు .ఎమ్మెల్యే తారక రామారావు వెంట సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు ,అందే శుభాష్, డాక్టర్ ఆంజనేయులు మాజీ ఎంపీటీసీ అనసూయ, బాలయ్య డాక్టర్ సత్యనారాయణ స్వామి డాక్టర్ అభినయ్ ఆటో డ్రైవర్లు పార్టీ కార్యకర్తలు వెంట ఉన్నారు

## ఎన్నికల కోడ్ 80 వేలు నగదు స్వాధీనం ఎస్సై వెంకటేష్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 7** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన ఆరే మల్లారెడ్డి వద్ద షో ద చెయ్యగా 80 వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేష్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు ఆ డబ్బులు అతనికి చెందినవి అనే ఆధారాలు చూపలేదు ఎన్నికల కోడ్ అమ లులో ఉన్నందున అంత డబ్బు ఉండడం ఎన్నికల కోడ్ నియమాల ఉల్లంఘన అవుతుంది డబ్బు సీజ్ చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ కు అప్పగించినట్లు ఎస్సై వివరించారు

## స్థానిక ఎలక్షన్లు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై ఎన్. రవికుమార్.**



**ముత్తారం సెప్టెంబర్, 07( ప్రజా జ్యోతి)** స్థానిక ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ముత్తారం మండల ఎస్సై ఎన్. రవికుమార్ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పోతారం గ్రామంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని ప్రజానీకంతో మమేకమై అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి ఎలాంటి గొడవలు సమస్యలు తలెత్తకుండా శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలకు దూరంగా ఉండాలని, అందరూ సోదర భావంతో మెలగాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఎస్సైఎన్. రవికుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఓ శ్రావణ్ రెడ్డి, పోలీసు సిబ్బంది హెూంగార్డు రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## కొమురం భీం వర్ధంతి వేడుకలు



**ధర్మారం, అక్టోబర్ 7( ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని నాయకంపల్లి తండా గ్రామ ప్రజలు మంగళవారం రోజున కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.' 'జల్,జంగల్, జమీన్" నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన విప్లవ వీరుడు కుమురం భీం అని కొనియాడారు.ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేసి వీర మరణం పొందిన ఆదివాసుల ఆరాధ్య దైవం అని అన్నారు.జై ఆదివాసీ,జై జై కొమురంభీమ్ అంటూ నినాదాలు చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి )** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి రథం అనేక వేలమంది జన సందోహాల మధ్య పురవీధుల గుండా వెళ్తూ ఉంటే పట్టణ ప్రజలు కనుల పండుగగా వీక్షించారు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్వామివారి దర్శించుకుని స్వామివారి రథం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనేక మంది భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డ బాలాజీ



**ముత్తారం సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి)**
అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అలవోజు బ్రహ్మయ్య ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ బాలాజీ కార్యకర్తలతో కలిసి దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించరు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఆకోజ్ అశోక్, పుప్పాల కమలాకర్, పొలం నరేష్, మేకల సంతోష్, శ్రీ పెల్లి కోటి పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో పుట్టినరోజు వేడుకలు



**చొప్పదండి, అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):**
చొప్పదండి కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్, జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాంబరాజు, ఇన్చార్జి మేడిశంభయ్య, సతీష్, శ్రవణ్, సంధ్య, హసీనా ,శిరీష, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ ఫెడరేషన్ సమితి రాష్ట్ర కార్యదర్శిగా మొలుమూరి రమేష్



**చొప్పదండి, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన మొలుమూరి రమేష్ తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి యోగేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో నియామక ఉత్తర్వులు జారీ చేశారు . ఈ సందర్భంగా మొలుమూరి రమేష్ మాట్లాడుతూ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన బీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్లూ కోడ్స్ డ్యూటీ లో మహిళా పోలీసులు

**జమ్మికుంట, అక్టోబర్07 ( ప్రజాజ్యోతి ) :**



కరీంనగర్ కమిషనర్ గౌస్ అలం ఉత్తర్వుల మేరకు బ్లూ కోడ్స్ డ్యూటీ లో మహిళా పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. జమ్మికుంట పట్టణ పరిధిలో ఉదయం వేళల్లో బ్లూ కోడ్స్ విధులకు మహిళలు హాజరవుతారని పట్టణ ప్రజలు సహకరించాలని తెలిపారు.

# చొప్పదండిలో బీసీ రిజర్వేషన్ మార్చొద్దు



**చొప్పదండి, అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలానికి సంబంధించిన బీసీ రిజర్వేషన్ను మార్చే ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కోర్టు తీర్పు ఏ విధంగా వచ్చిన చొప్పదండి మండలంలో బీసీ రిజర్వేషన్ కొనసాగించాలని బి ఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గం ఇంచార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్ అన్నారు.కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో మూడు మండలాల్లో చొప్పదండి బీసీ, రామడుగు ఎస్సీ , గంగాధర ఓసి రావడం జరిగిందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని చొప్పదండి మండలాన్ని బీసీ నుండి జనరల్ గా మార్చే ప్రయత్నం చేస్తుందని ,ఇది యావత్ బీసీ లోకానికి అన్యాయం చేయడమేనని అజయ్ కుమార్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్లకు వెళ్లాలని, దాని ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకున్నటు తప్ప మేము ప్రయత్నం చేశాం కానీ కోర్టు తీర్పు వల్లనే ఈ విధంగా జరిగిందని తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్ ఒప్పుకున్న తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కచ్చితంగా స్థానిక సంస్థల్లో వారి విశ్వరూపం చూపిస్తారని హెచ్చరించారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి )సిరిసిల్ల పట్టణంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన స్వామి వారి రథోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారుఈ సందర్భంగా ప్రభుత్వ విప్ స్వామివారి రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనం అందజేశారు స్వామి వారి దర్శనానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో మెరుగైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏ విధంగా జరుగుతాయో అదేవిధంగా సిరిసిల్లాలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని అన్నారు గత శతాబ్దాల నుంచి ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని పురాతన ప్రారంభించేది సంప్రదాయంగా వస్తున్న ఈ ఊరేగింపు రథోత్సవాన్ని సిరిసిల్ల పురవీధుల గుండా తిప్పుతూ అనేక వందల వేల మంది ప్రజలు రథయాత్రలో పాల్గొన్నారు ప్రతి సంవత్సరము జరుపుకుంటున్నారు

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### సాధ్యం కానీ హామీలిచ్చారు ప్రజలకు బాకీ పడ్డారు - మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి



ముత్తారం సెప్టెంబర్, 07 (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. అమలు కానీ గ్యారంటీలను ప్రజలకు హామీ ఇచ్చి ప్రజలకు బాకీ పడ్డారని ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి మంగళవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ 22 నెలల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల అమలులో ప్రజలకు బాకీ పడిందని గ్యారంటీ పథకాల ను ప్రజలకు చూపి ఓట్లు వేయించుకుందని ప్రజలకు ఇచ్చిన హామీలను తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలను ఉద్దేశించి రాబోతున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు వింటే మరోసారి గోసపడతారాని అన్నారు. బి.ఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులను గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరికి అందేలా చేరవేసి వివరించాలని కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్రావు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, మాజీ సర్పంచులు, ఇల్లందుల అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, రాజు, అన్ని గ్రామా శాఖ అధ్యక్షులు మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిజిటల్ సేవలను వినియోగించుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి)**



వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల కోసం పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అందజేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయములో లోక కళ్యాణ్ మేళాలో భాగంగా నిర్వహించిన కార్యక్రమములో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందటంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్ మాట్లాడుతూ పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న అకౌంట్, జీవనజ్యోతి బీమా, ప్రమాద బీమా, డిజిటల్ లావాదేవిలు వినియోగించుకోమని సూచించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్, క్రాంతి కుమార్, మెప్మా సిఓ స్వరూప, ఆర్ పి లు మహిళలు పోస్టల్ సిబ్బంది శ్రీకాంత్, మౌనిక, తిరుపతి, స్ట్రీట్ వెండర్స్ పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా వాల్మికి మహర్షి జయంతి వేడుకలు



**గోదావరిఖని , అక్టోబర్ 6(ప్రజా జ్యోతి):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆర్జి1 జియం లలిత్ కుమార్ ముఖ్యఅతిధిగా హాజరై ఆదికవి వాల్మికి మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ వాల్మికి ఒక సాదారణ వ్యక్తిగా కుటుంబాన్ని పోషించేందుకు దారి దోపిడీలు చేస్తూ ఉండేవాడని,మహానుభావుల సాంగత్యంలో పరివర్తన చెంది తపస్సు చేసి గొప్ప మహానుబావుడుగా మారి శ్రీమద్రామాయణ కావ్యాన్ని రాసాడని గుర్తు చేశారు. వాల్మీకి మానవాళికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జి.ఎం చంద్రశేఖర్,ఏజెంట్ చిలుక శ్రీనివాస్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి,ఏరియా ఇంజనీర్ రాంమోహన్,మోహన్ రావు సీనియర్ పివోలు హన్మంతరావు,శ్రావణ్ కుమార్,ఏఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ -పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులు-పరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. ఈ విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకూ తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనరాదని, అటువంటి వారిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే శిక్షణలో పూర్తి చేసామని, ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్స్ ల కొరత లేదని తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసిన డాక్టర్ స్నేహ

**తంగళ్ళపల్లి అక్టోబర్ 7: (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా వైద్య అధికారి డాక్టర్ రజిత ఆదేశానుసారం మండల ఎ ఎన్ ఎమ్,ఆశావర్కర్లతో మీటింగ్ ఏర్పాటు చేశామని తంగళ్ళపల్లి ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ స్నేహ తెలిపారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి పౌష్టికాహారం ప్రాముఖ్యత, టీ.డీ టీకాలు రిజిస్ట్రేషన్ లపై అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో మండల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# డా.బంగారి రజనీ ప్రియదర్శినికి టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్




**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి):** తెలంగాణా లో ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందించినందుకు ఎంతో ప్రతిష్టాత్మకమైన టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్ 2025 ను డా.బంగారి రజనీ ప్రియదర్శిని అందుకున్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఈ అవార్డ్స్ రాష్ట్ర స్థాయిలో వైద్య రంగంలో అత్యున్నత సేవలను అందించిన ప్రముఖ వైద్యులకు ప్రధానం చేస్తారు. కేవలం వైద్యమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు బాధ్యతను నిర్వర్తించే వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా కరీంనగర్ కి చెందిన రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్, ప్రముఖ వైద్య సంస్థ అయిన రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన సీనియర్ వైద్యులు డా.బంగారి రజనీ ప్రియదర్శిని ఈ అవార్డ్ ను సోమవారం తాజ్ దక్కన్ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ చైర్మన్ డా.నాగేశ్వర్ రావు చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ నేడు యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సంతానలేమి అని దానిని అధిగమించాలంటే ఆరోగ్య కరమైన జీవన విధానం, సరైన వ్యాయామం అవసరమని అన్నారు. ప్రతి సంవత్సరం తన అత్తగారైన కీ.శే.బంగారి లక్ష్మీ స్మారకర్థం పదిమంది దంపతులకు ఉచితంగా ఇన్ఫర్టిలిటీ వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తనకు ఈ అవార్డ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డ్ తో తన బాధ్యత ఇంకా పెరిగింది అని అన్నారు. తనను ప్రతిక్షణం ప్రోత్సహిస్తూ ఈ అవార్డ్ రావడం సహకరించిన తన భర్త ప్రొఫెసర్ డా.బంగారి స్వామి, కుటుంబ ప్రోత్సాహం, తన తల్లితండుల దీవెనలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారి స్వామి ప్రత్యేక అభినందలు తెలిపారు.

# అక్టోబర్ 12 నాటికి వీ-హబ్ నిర్మాణం పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-రంగంపల్లి లోని వీ హబ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**రామగుండం, (ప్రజాజ్యోతి), అక్టోబర్ -07:** అక్టోబర్ 12 నాటికి వీ-హబ్ నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రంగంపల్లి లోని వీ హబ్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో మహిళా వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు త్వరలో ప్రారంభించనున్నామని అన్నారు. వీ-హబ్ పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అక్టోబర్ 12 నాటికి గ్రామీణ అభివృద్ధి శాఖకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ ఎం. కాళిందిని,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేక చర్యలు చేస్తే ఉపేక్షించేది లేదు

**- భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము**



**రామగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :** పార్టీ వ్యతిరేక చర్యలు చేస్తే ఉపేక్షించేది లేదనీ భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము తెలిపారు. రామగిరి మండలంలో భాజపా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న రాము మాట్లాడుతూ పార్టీ నిర్ణయాల మేరకు మాత్రమే కార్యకర్తలు నడుచుకోవాలని, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయామని, గ్రామ గ్రామాన పార్టీ బలంగా వేరొద్దుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విరక్తి చెందారని, మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని 11 ఎంపీటీసీ, 1 జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో పొన్నం సదానందం, పిండి సదానందం, తొట్ల రాజు, మద్దూరి సాగర్, నాంసాని మహేష్, పిడుగు రాజు, కొత్త కమలాకర్, బత్తిని శివకుమార్, శివ, రోడ్డ వరలక్ష్మి, మైదం సందీప్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు
- నామినేషన్ల స్వీకరణ కు మండలాల్లో పటిష్ట ఏర్పాట్లు
- స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), అక్టోబర్ -07:** నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల సంబంధించి నామినేషన్ స్వీకరణ కు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు.మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు. ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాల పై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు.మండలాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ కింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ , ప్రచారాలు అనుమతి లేదని, అభ్యర్థి తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు.ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత తనిఖీలు చేసిన రవాణా శాఖ అధికారులు



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** వాహన ప్రత్యేక తనిఖీలో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాను సారం బోయిన్పల్లి మండలం కొదురుపాక నుండి బోయిన్పల్లి చుట్టూ గ్రామాలలో మోటారు వాహనాల సహాయక తనిఖీ అధికారి రజని దేవి విస్తృత తనిఖీలు చేపట్టి వాహనములకు సంబంధించిన సరియగు పత్రాలు లేని నాలుగు వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. ఇట్టి తనిఖీల్లో భాగంగా వాహనదారులు తప్పనిసరిగా వాహనంలకు చెల్లించాల్సిన పన్ను,బీమా, ఫిట్నెస్ కండిషన్, పర్మిషన్,పొల్యూషన్, లైసెన్సులు తమ వెంట ఉండేట్టు చూసుకోవాలని తెలిపారు. టాక్స్ కట్టని వాహనంలకు తనిఖీలో భాగంగా రవాణా శాఖ అధికారులు పట్టుకొని సీజ్ చేస్తే 200 పర్సెంట్ అదనపు రూపాయలు చెల్లించవలసి వస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రయాణికులను సీట్లకు మించి అధికంగా తీసుకెళ్లద్దని, సరుకు రవాణాకు సంబంధించిన వాహనాలు అధికలోడు తీసుకువెళ్లద్దని,వాహనయజుమానులకు సూచించారు.ద్విచక్ర వాహనం లకు సంబంధించి 15 సంవత్సరములు కాలపరిమితి దాటిన సొంతానికి వాడుకునే అన్ని వాహనములు తప్పనిసరిగా గ్రీన్ టాక్స్ చెల్లించి మీ వాహనములనుపునరుద్దించుకోవాలని తెలిపారు. మండలంలో ఉన్న ఆటో రిక్షా యూనియన్ వారికి తగు సూచనలు సలహాలు తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఇట్టి తనిఖీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా సహాయక మోటారు వాహనాల అధికారిని రజినీ దేవి మరియు బోయిన్పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే జాతీయ న్యాయ విజ్ఞాన సదస్సుకు ఇద్దరు న్యాయ వాదుల ఎంపిక



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 8, 9 వ తేదీలలో న్యూ ఢిల్లీ లో నిర్వహించబడనున్న న్యాయ సహాయ డెలివరీ మెకానిజాన్ని బలోపేతం చేయడం అంశంపై జాతీయ సదస్సులో పాల్గొనుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఇద్దరు న్యాయవాదులు ఎంపిక కావడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ప్యానల్ అడ్వకేట్స్ మరియు పారాలీగల్ వాలంటీర్ల నుంచి ఇద్దరు చొప్పున ప్రతినిధుల పేర్లు కోరడం జరిగిందని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.పి.నీరజ గారి సూచనతో మన జిల్లా నుంచి కూడా ప్రతి విభాగంలో ఇద్దరి పేర్లు మరియు వారి పనితీరును పంపించడం జరిగిందని అందులో నుండి శ్రీమతి.ఈ.జ్యోతి, (అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్), శ్రీమతి.ఆర్.అరుణ (ప్యానెల్ అడ్వకేట్) ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.

# పదిరలో పోషణ మాసోత్సవాలు



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 7( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిరలో మంగళవారం రోజు ఎల్లారెడ్డిపేట సెక్టార్లో పోషణ మాస ఉత్సవాలు అదేరా అంగన్వాడీ కేంద్ర ంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అంగన్వాడి సూపర్వైజర్ జి కళావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరుధాన్యాలు ధాన్యాలు గురించి వాటి యొక్క ఉపయోగం గురించి చెప్పడం జరిగినది అలాగే ఏ సీజన్లో దొరికే పండ్లు, కూరగాయలు ఆకుకూరలు ఆ సీజన్లో తల్లులు తప్పకుండా తినాలని తల్లులకు చార్ట్ ద్వారా వివరించడం జరిగినది ఆకుకూరలు, కూరగాయలు కోసిన తర్వాత ముందే కడిగి కోయాలని అలాగే నూనె పదార్థాలతో వేపుడులాంటి చేయకుండా తక్కువ ఉడికించి తినాలని ఈ సీజన్లో దొరికే జామ ,దానిమ్మ, సీత ఫలాలు వంటి పనులు అపోహాలతో తినకుండా ఉండకూడదని వారికి తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్లో బాలామృతం ,అమృతం ప్లేస్ ,గుడ్లు లాంటివి తప్పకుండా పిల్లలకు తినిపించాలని వారి పోషణ లో లోపం రాకుండా ఆరు నెలలు ఈయన పిల్లలకు తల్లిపాలను అనుబంధంగా పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు పిల్లలకి అన్నప్రాసన ,ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసము చేయించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎస్ సూపర్వైజర్ కళావతి, అంగన్వాడీ టీచర్ సుమలత, పద్మ ,గర్భిణీ బాలింతలు హాజరయ్యారు.

# ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి



**వేములవాడ, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి):** వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం గిరిజన వీరుడు కొమరం భీమ్ 85వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ కు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రేశేఖర్మాట్లాడుతూజల్,జమీన్, జంగిల్' నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు విరుద్ధంగా పోరాడి, గోండు గిరిజనుల హక్కుల కోసం ప్రాణాలు పణంగా పెట్టిన వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్ భీముడి జీవిత చరిత్రను వివరించారు.అటవీ సంపదను కాపాడటం, గిరిజనుల భూములు, నీరు, అడవులపై హక్కుల కోసం భీముడు చేసిన పోరాటం ఎప్పటికీ మరచిపోలేనిదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు

**వేములవాడ, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి):**



వేములవాడ, చందుర్తి, రుద్రంగి మండలాల్లో మంగళ వారం రవాణా శాఖ, మోటారు వాహన తనిఖీ అధికారి, సహాయక మోటారు వాహనముల అధికారులు తనిఖీ చేపట్టారు. సరియగు వాహన పత్రాలు లేని నాలుగు వాహనాలను సీజ్ చేశారు. జిల్లాలో టాక్స్ కట్టకుండా, ఫిట్నెస్ లేకుండా, బీమా పత్రాలు, పొల్యూషన్ సర్టిఫికెట్లను, వాహనమునకు సంబంధించి అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. టాక్స్ కట్టకుండా రోడ్డుపై వెళ్లే వాహనాలపై 200 శాతం అధిక పన్నుతో టాక్స్ కట్టాల్సి ఉంటుందని తెలిపారు. వ్యక్తిగతంగా వాడే ద్విచక్ర వాహనములు, కార్లు వాటి కాల పరిమితి మొదట తీసుకున్న సంవత్సరం నుండి 15 సంవత్సరముల వరకు ఉంటుందని తెలిపారు. ఇలా 15 సంవత్సరములు దాటిన సొంత వాహనములు గ్రీన్ టాక్స్ చెల్లించి,5సంవత్సరాలు వారి వాహనాలను పునరుద్ధరించుకోవాల్సిందిగా తెలిపారు. లేనియెడల ద్విచక్ర వాహనాలు, కార్లు సీజ్ చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం ఉంటాయని తెలిపారు. ఈ తనిఖీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా మోటారు వాహనముల తనిఖీ అధికారి వంశీధర్, సహాయక మోటారు వాహనముల అధికారి పృథ్వీరాజ్ వర్మ, కానిస్టేబుల్ ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా సమగ్ర విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష

**జగిత్యాల టౌన్, అక్టోబర్07, ప్రజాజ్యోతిః**జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శనం జిల్లాలోని అన్ని విభాగాల విద్యుత్ ఉద్యోగులతో సమీక్ష సంక్వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ ఈ సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో నిబద్ధతో పని చేయాలని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని క్షణం ఏమరుపాటు నిర్లక్షం కూడా ఉండకూడదు అని సూచించారు. ఈ సమీక్షలో బాగంగా ఎన్ పి డి సి ల్ కంపెనీ విడుదల చేసిన గత ఆగస్టు నెల ఫలితాల్లో జగిత్యాల జిల్లా మొదటి ర్యాంకు సాధించినందుకు అందరూ ఉద్యోగుల సమష్టి కృషియేనని అభినందించారు,ఇదే పనితనం ముమ్మందు కూడాకొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగులు ,ఇంజనీర్లు,అకౌంట్స్ అధికారులు,ఓఅండ్ ఏం ఉద్యోగులు ఆర్టిసన్లు పాల్గొన్నారు.



## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -17:**మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళ వారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి , కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బొడిగ కృష్ణకు నిత్యవసర సరుకులను అందజేసిన ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ ఏడు**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బొడిగె కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆర్థిక స్తోమతతో ఇబ్బందులకు గురవుతున్నాడు బాధితున్ని ఊసన్న పల్లె గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య సోమవారం రోజునబియ్యం నిత్యవసర సరుకులను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈయనను కుటుంబీకులతో పాటు గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో బోయిని సదానందం కుటుంబీకులు తదితరులు ఉన్నారు.



## మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-రికార్డు స్థాయిలో పెద్దపెల్లి ఎం సి హెచ్ లో ప్రసవాలు**

**- ప్రభుత్వ ఆసుపత్రులలో గణనియంగా మెరుగైన వైద్య సేవలు**

**- పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -07:**

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ఎం.సి.హెచ్ ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపెల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రికార్డు స్థాయిలో 250 ప్రసూతులు నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్ ని, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వాణిశ్రీనీ, ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. విజయ్ కుమార్ లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, అనేస్తేటెస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, ఓటీ సిబ్బంది %డ% లేబర్ రూమ్ సిబ్బంది ని సన్మానించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 147 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగినాయి. ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగింది. గతం సరాసరి ఓపీ నెలకీ 12571 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26730 కి చేరుకుంది. దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఓపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఓపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయి. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1142 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2280 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారు. గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 12 మేజర్ 11 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్




మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 31 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈఎన్టీ , డెంటల్ సర్జరీ లు నిర్వహించేవాళ్ళు కాదు. గత నెల 15 ఈఎన్టీ ప్రొసీజర్స్ 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారు. గతంలో రక్త పరీక్షలు నెలకు 15595 సరాసరి చేసేవారు కాగా ఈ నెల 31014 రక్త పరీక్షలు నిర్వహించారు. గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 897 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు. గతంలో టిఫ్ఫా స్కానింగులు జరిగేవి కావు. గత నెల 123 టిఫ్ఫా స్కానింగ్ లు నిర్వహించారు. గతంలో 2 డి ఎకో సేవలు ఉండేవి కావు, ఇప్పుడు గత నెలలో 164 2డి ఎకో లు చేయడం జరిగింది. గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 126 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.కావున పెద్దపల్లి జిల్లా ప్రజలు ఇట్టి ఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, డి ఎం అండ్ హెచ్ ఓ వాణిశ్రీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహానికి వెండి కిరీటం, మకర తోరణం వితరణ



**సుల్తానాబాద్ అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ పరిధి పూసాల శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో గల అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయల విలువగల వెండి కిరీటం, పంచలోహాలతో తయారుచేసిన మకర తోరణం అందజేసిన, నీరటి శంకర్, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరమశివుడు, అభయాంజనేయ స్వామి ల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కష్టాలు తొలగి రైతులు అభివృద్ధి బాటలో నడవాలని కోరారు. భక్తిశ్రద్ధలతో పూజిస్తే, ఎంతటి అసాధ్యమైన పని అయినప్పటికీ, సుసాధ్యం అవుతుందన్నారు.అలాగే దేవాలయాలకు సహాయం చేసేటప్పుడు కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా, దేవాలయాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులందరికీ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, శంభులింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, పురం హరికిషన్ రావు, శంభు లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్లు కనుకుంట్ల ప్రమీల శ్రీనివాస్, పెగడ శ్యామ్, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్ చొప్పరి సుమన్,మాజీ పద్నాలుగవ వార్డు కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఉస్తేం రవి, పురం ప్రేమ్ చందర్ రావు, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు, మేకల రాజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి, మహేందర్, పదమూడవ వార్డు ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ ,పురం రమణ,బిజెపి నాయకులు వేగోళం శ్రీనివాస్ పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, తిరుపతి రెడ్డి, వలస నీలయ్య, ఆగండ్ల శంకర్,నాగమల్ల ప్రశాంత్, చొప్పరి రాజు, పూసాల అంజయ్య, వేగోళం మధుకర్, పూసాల రాజ్ కుమార్ నీరటి శంకర్ కుటుంబ సభ్యులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు నాయకులకు ప్రతి ఒక్కరికి, కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాదిగలను అవమానించిన మంత్రి పొన్నం ను మంత్రి పదవి నుంచి తొలగించాలి

**- జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం-మాదిగల ఆత్మగౌరవాన్ని అవహేళన చేసిన మంత్రి పొన్నం**

**- మాదిగలకు వేను వెంటనే క్షమాపణ చెప్పాలి**

**జగిత్యాల టౌన్, అక్టోబర్07,ప్రజాజ్యోతి:** మాదిగలను అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ కోరింది జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం రోజున హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ ని కించపరుస్తూ మాట్లాడడాన్ని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ సూచనలు మేరకు పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.కాలయాపన చేయకుండా వెంటనే అడ్లూరి లక్ష్మణ్ కి అలాగే మాదిగలకు క్షమాపణ చెప్పాలి మేము మందకృష్ణ మాదిగ వారి నాయకత్వంలో మరింత ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, మాజీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ



సభ్యులు దుమల రాజ్ కుమార్ హుమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం దుమల జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, జిల్లా నాయకులు నక్క సతీష్,దుమల గంగాధర్,నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారపూ దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్, అర్బన్ మండల అధ్యక్షుడు బాబురావు గంగారం, బాపురపు వంశీ,ఎలగందుల మోహన్, లింగంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీ జయంతి వేడుకలు

**జగిత్యాల, అక్టోబర్ 07,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం రోజు మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు నీతి, ధర్మం, కర్తవ్యబోధలను తెలియజేసే అమృత గ్రంథమని వారి బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా




నిలుస్తాయని మహర్షి వాల్మీకి బోధనలను ఆచరణలో పెట్టి సత్యం, నీతి మార్గంలో నడవలని ఆయన ఆశయాలను కొన సాగించడమే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# కండ్లపెల్లి చెరువు కట్ట కృంగి ప్రమాదకరంగా మారింది అత్యవసరంగా మరమ్మత్తు చేపట్టాలి

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**-గంగపుత్రుల తో కలసి వెళ్లి అధికారులకు వినతిపత్రాన్ని అందచేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల టౌన్, అక్టోబర్ 07,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని ఉప్పరిపేటలో ఉన్న కండ్లపల్లి చెరువు అయకట్టు దాదాపు 1000 ఎకరాల దాదాపు కలిగి ఉండటముతో కండ్లపల్లి చెరువుఅయకట్టా విస్తీర్ణతతో, అత్యంత ప్రాధాన్యత సంతరించుకొని ఉంటుందని చెప్పక తప్పదు.ఈ మధ్య దాదాపు 2 సంవత్సరాల క్రితం చెరువు కట్ట బంద్ స్ట్రెంగ్త్నింగ్ తోపాటు, వెయిర్ మత్తడి కూడా పున: నిర్మాణం చేయటం జరిగినది కాని ఈ మధ్య కాలంలో ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో కురిసిన అధిక వర్షాలకుతోడు పై నుండి ఎస్సారెస్పీ వరద నీరు కూడా అధికంగా వచ్చి చేరడంతో కండ్లపల్లి చెరువులోకి నిరంతరం గా ఓవర్ ఫ్లో అవుతుండటముతోపాటు, చెరువు బంద్ మధ్యలో బహుశ భూమి అడుగు నుండి బొయ్యారం ఉండి ఉండటముతో, దాదాపు 10 గజాల వరకు నెర్రెలతో కృంగి పోవటము జరిగినది.ఇట్టి కృంగిపోయిన మధ్య భాగంలో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టినప్పటికి, తిరిగి ఆ ప్రాంతం దాదాపు వెడల్పులో 10 మీటర్ ల పైగా రిపీటెడ్ గా నెర్రెలు కొట్టుతూ, కృంగిపోవటముతో, చెరువు దిగువన ఉన్న అయకట్టు పొలాల రైతులతోపాటు, దిగువన గల కండ్లపల్లి, హన్మాజిపేట్ గ్రామస్తులు ఆందోళనకు గురి కావటము జరుగుతుంది. ఈ పరిస్థితులలో, కండ్లపల్లి చెరువు కట్ట మధ్యలో కృంగిపోతున్న దృష్ట్యా దానికి సంబంధించిన పూర్తిస్థాయిలో మరమ్మతులకుతోడు, తక్షణ ప్రమాదాన్ని నివారింప చేయుటకు చెరువులో నీటి మట్టం తగ్గింపు చేయటానికి, చెరువుకు ఉన్న 4 తూముల నుండి నీటి విడుదలతో చెరువు నీటి మట్టం




తగ్గింపుతోపాటు, కృంగిన కట్టకు మరమ్మతు కృంగటానికి గల కారణాలను అన్వేషించి, పూర్తిస్థాయిలో నివారణ చర్యలు చేపట్టుటకు ఫ్లడ్ డామేజ్ రేపైర్స్ కు తగు చర్యలు చేపట్టేవిధంగా 2025 సెప్టెంబర్ 29 న లిఖితపూర్వకంగా అధికారులకు విజ్ఞప్తి చేయటం జరిగినది పైన సూచించిన విధంగా తూముల నుండి, చెరువులో నీటి విడుదల తగ్గింపునకు చర్యలు చేపట్టినప్పటికి, నీటి నిలువ ఆశించిన మేరకు తగ్గలేకపోవుటకు తోడు, చెరువు కట్ట ప్రమాదం మరింత తీవ్రతరమవుతున్నట్టు గోచరిస్తున్నది.ఈ పరిస్థితులలో చెరువు కట్ట, ప్రమాద నివారణకు చెరువులో నీటిమట్టం తగ్గింపునకు, వెయిర్ మత్తడి కొంత మేరకు తాత్కాలికంగా తొలగించి, నీటి విలువ తగ్గింపుతోపాటు, చెరువుకట్ట నేల అడుగున బొయ్యారం ఉన్నట్టు భావిస్తున్న పరిస్థితులలో, ఆ ప్రాంతంలో చెరువు లోపల నుండి రింగ్ బంద్ వేసి, ప్రమాదాన్ని నివారించి, శాశ్వత పరిష్కారంగా, ప్రమాదంగా భావించే చెరువు కట్ట భాగాన్ని పూర్తిగా తొలగించి, నేల అడుగు నుండి, గ్రౌంటింగ్ చేసి, కట్ట పునర్నిర్మాణం చేయటము మాత్రమే పరిష్కారంగా భావించగలము. కావున ఆ దిశగా తక్షణ చర్యలు చేపట్టగలరని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి కట్లకుంట శంకర్, జిల్లా ఫిషర్మెన్ కమిటీ చైర్మన్ తోపారపు రజనీకాంత్, గుమ్మల జనార్ధన్, గుమ్ముల రాజేష్, తోపారపు రాజేశం, తోపారపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల చిచ్చు

**- పోటీ చేస్తే చంపుతానని బెదిరింపులు**

**- బైక్ ను ధ్వంసం చేసిన దుండగులు**

**మల్లాపూర్ క్టోబర్ 07, ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడంతో తాజాగా రిజర్వేషన్ల ను ప్రకటించి చిచ్చుపెట్టినట్టు అయింది. వివరాల్లోకి వెళితే మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ ప్రకటించింది.ఈ నేపథ్యంలో సర్పంచ్ పోటీలో






పలువురు పోటీకి సన్నద్ధం అవుతున్న వారిలో స్థానిక కారోబార్ భరిలో ఉంటాడని తెలియడంతో గుర్తు తెలియని దుండగులు పోటీ చేస్తే చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడ్డట్టు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై నెట్టింట వైరల్ గా మారింది.స్థానిక ఎన్నికలకు పోటీదారులపై దాడులు చేసే అవకాశం ఉందని అభ్యర్థులు భయాందోళనకు లోనవుతున్నారు. గ్రామాల్లో స్థానిక రాజకీయాల్లో రిజర్వేషన్ చిచ్చు రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఏకంగా రానున్న ఎన్నికల్లో స్వంతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తికి సంబంధించిన బైక్ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో పాటు, కాగితంపై ఇప్పుడు బండి.. తర్వాత నువ్వే.. నువ్వు నిలబడురా అంటూ బెదిరింపు పదాలను రాసిన భయం గుప్పట్లో అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది. గత మూడు రోజుల క్రితం గ్రామశివారులోని తన వ్యవసాయ తోట వద్ద పని నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్లి రోడ్డు పక్కన ద్విచక్ర వాహనాన్ని నిలిపి ఉంచాడు. సదరు బైక్ను గుర్తు తెలియని వ్యక్తులు కొద్ది దూరం తీసుకెళ్లి బండరాళ్లతో కొట్టి ధ్వంసం చేయడంతో పాటు, అక్కడే కాగితంపై ఇప్పుడు బండి తర్వాత నువ్వే.. నువ్వు నిలబడురా అంటూ పదాలను రాసి అక్కడే పడేసినట్లు తెలిపారు. కొద్ది సమయం తర్వాత ద్విచక్రవాహనం కోసం అండెం రాజేష్ గాలించగా, కొద్ది దూరంలో బండిని పడేసారు. స్వతంత్ర అభ్యర్థిపై దాడికి పాల్పడింది వివిధ పార్టీల నాయకుల హస్తం ఉందేమో అనే అనుమానాలు మల్లాపూర్ మండలంలో చర్చకు ఊతం అందిస్తోంది.

# సుప్రీం సీ.జె దాడి ఘటనపై న్యాయవాదుల నిరసన

**జగిత్యాల టౌన్,అక్టోబర్ 07,ప్రజాజ్యోతి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ జగిత్యాల జిల్లా న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు ర్యాలీగా బయలుదేరి తహసీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో జరిగిన ఘటనను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు . న్యాయవాద వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొని రావాలని. ఈ సందర్భంగా కోరారు న్యాయవాద ముసుగులో ఉన్న చాందసవాదుల వల్ల న్యాయవ్యవస్థ భ్రష్టు పట్టిపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో జరిగిన ఘటన ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసులు నమోదు చేయాలని, అంతేగాక తన వెనకాల ఉన్న అసాంఘిక శక్తులను విచారణ సంస్థలు బయటకు తీయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిరుదుల లక్ష్మణ్, ఎండీ సలీమ్, కూర్మాచలం ఉమా మహేష్, గుడికందుల మహేష్, చిర్ర దిలీప్, కరుణాకర్, పురుషోత్తం, అక్బర్, సంతోష్, రాజన్న, ఫజిల్, రవి, వెంకటేష్, నిఖిల్, సాయి, కిరణ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ పరిమిత సీట్ల దరఖాస్తు గడువు పెంపు

**చొప్పదండి, అక్టోబర్ 7( ప్రజా జ్యోతి):**
చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11 తరగతుల ప్రవేశానికి దరఖాస్తుల గడువు అక్టోబర్ 21 తేదీ వరకు పొడిగించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి మంగళవారం తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2025- 2026 విద్యా సంవత్సరంలో 8, 10 తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులకు అర్హులని తెలిపారు. 2026- 27 విద్యా సంవత్సరంలో వీరికి ప్రవేశాలు ఉంటాయని ,ఉమ్మడి జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## మత్తు మాయాజాలానికి బలి కాకండి

**- మంథని సీఐ బి.రాజు**



**రామగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :**
ఇతర రాష్ట్రాల వారు తెలంగాణ యువ మేధావులపై కన్నేసి, మత్తు పదార్థాల వైపు మళ్లించి బానిసలుగా మారుస్తున్నారని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, సీఐ బి.రాజు హెచ్చరించారు. కళాశాల ఆవరణలో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన నశముక్త భారత్ అభియాన్ బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యువత లక్ష్యంపైనే దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు అలవాటు ఒకసారి మొదలైతే దాన్నుంచి బయటపడడం కష్టం అవుతుందని, మద్యం, పొగతాగడం ఫ్యాషన్ కాదని విద్యార్థులను హెచ్చరించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నిర్మూలన పోస్టర్ నీ ఆవిష్కరించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, ఎస్ఆర్పో స్వర్ణలత, డిహెచ్ఐడబ్ల్యు కోఆర్డినేటర్ అరుణ, సుచరిత, శ్యామల కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**చొప్పదండి,అక్టోబర్7(ప్రజా జ్యోతి):** చొప్పదండి సాయిబాబా ఆలయంలో



మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం 6 గంటల 30 నిమిషాలకు అభిషేక కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, 12:30 గంటలకు ప్రత్యేక పల్లకి సేవ జరిపి అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. అన్న ప్రసాద వితరణ దాతలు బొల్లం జగదీష్, జ్యోతి దంపతులు చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుర్రం హనుమంత రెడ్డి ,కోశాధికారి దండే లింగన్న ,దూస రాము,సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి,గుర్రం రవీందర్ రెడ్డి,కొత్తపల్లి లక్ష్మణ్ బాబు,వెంగళ భూమయ్య, సాయి మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మహిళపై బండరాయితో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఎస్సై రాహుల్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 7 ప్రజా జ్యోతిః**
ఎల్లారెడ్డిపేట మండలంలో ని బండలింగంపల్లి గ్రామంలో బాలరాజ్ కావ్య భర్త నర్సా గౌడ్ పొలం పనులు చేసుకుంటూ ఉండగా మా గ్రామ శివారులో వడ్లు ఆరబెట్టుకుంటుండగా అక్కడికి మా గ్రామానికి చెందిన బాలరాజు నరేష్ అను అతడు మా దగ్గరికి వచ్చి నా భర్తతో మాకు ఉన్న వ్యవసాయ భూమిలో తన వాటా ఉందని మళ్లీ భూమిని దున్న వద్దంటూ ఇష్టం వచ్చిన బూతులు తిట్టాడు నేను ఎందుకు తిడుతున్నావు అని అడగగా నన్ను ఇష్టం వచ్చినట్లు తిట్టి అక్కడను ఉన్న బండరాయిని తీసుకొని నన్ను కొట్టగా నా ఎడమ భుజంపై తగిలింది .వెంటనే అదే బండరాయితో నా భర్త నర్సాగౌడ్ ముఖంపై కొట్టగా రక్త గాయమైంది. అంతటితో ఆగకుండా భూమి దున్నవద్దని బెదిరించాడు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కృషికి ప్రతీకగా మహర్షి వాల్మీకి జీవితం

**- ఆర్జీ-3, ఏపీఏ జీఎంలు**




**రామగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) :**
మహర్షి వాల్మీకి జీవితం కృషికి ప్రతీకగా నిలుస్తుందని రామగుండం-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ఏరియా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ కృషి, పరివర్తనతో దొంగ కూడ మహర్షిగా మారాడని, మనిషి జీవితానికి వాల్మీకి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఎస్వోటు జీఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, బి.రాజేంద్రకుమార్, బి.సుదర్శనం, పి.రాజారెడ్డి,సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సీజేపై జరిగిన దాడి హేయమైన చర్య

**-సీపీఐ నాయకులు కడారి రాములు**



**వేములవాడ, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి):**
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడిని వేములవాడ నియోజకవర్గం సిపిఐ పార్టీ ఇంచార్జ్ కదారి రాములు ఖండించారు. ఆయన మాట్లాడుతూ సీజేపై జరిగిన దాడి హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యం పైన దాడిగా అభివర్ణించారు. కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, గాజుల పోశెట్టి, గాజుల దేవయ్య, కోరెపు శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి ):**
ఆదికవి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ఎస్సీ మోర్చా బిజెపి ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ పాల్గొన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుమ్మరి శంకర్ మాట్లాడుతూ సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపిన వాల్మీకి మహర్షి సప్తర్షుల బోధనలతో మహర్షిగా మారి, ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించారు. కృషి, నిబద్ధత ఉంటే మనిషి ఋషిగా, మహాపురుషుడిగా ఎదగగలడని వాల్మీకి మహర్షి జీవితం సాక్ష్యమని" తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తలకు కీటక జనిత వ్యాధుల పై అవగాహన

**-పెద్దపల్లి జిల్లా డి. ఎం. ఎచ్.ఓ. డా.వాణి శ్రీ**



**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 7:**
రాగినీడు, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ఆశా కార్యకర్తలకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆశ సమావేశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ . పాల్గొని మాట్లాడారు. ప్రతి శుక్ర వారం డ్రై డే పాటించాలని, ఆశలు కనీసం 30 గృహాలు సందర్శించి దోమ లార్వా పెరుగుదల నిలువలను గుర్తించాలి, వాటిని తొలిగించుటకు అవగాహన కల్పించాలి అని అన్నారు. తొలిగించటకు వీలుగాని, వాడని నీటి నిల్వల యందు ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. జ్వరాల సర్వే నిర్వర్తించాలని అన్నారు.గర్భిణీ స్త్రీలను 3 నెలల లోపు నమోదు చేయాలని, వారికి మొదటి రెండు పరీక్షలు ఆరోగ్య కేంద్రాల యందు మరియు 3,4 వ పరీక్షలు దగ్గరలోని కమ్యూనిటీ ఆసుపత్రి లేదా ప్రసూతి ఆసుపత్రుల యందు చేయించాలి అని, అందుకు రవాణా కొరకు102 వాహనం సేవలు వినియోగించు కోవాలి అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల యందు ప్రసవం లను పెంచాలి అని అన్నారు.ఎన్.సి.డీ స్క్రీనింగ్ నిర్వహించాలి, ప్రతి క్షయ వ్యాధి గ్రస్తులను మందులను సక్రమంగా వాడేవిదంగా చూడాలని అన్నారు. తగ్గని దగ్గు, జ్వరం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉన్న వారికి తెమడ పరీక్షలు చేయించాలి అని అన్నారు. ఆశలు సేవ దృక్పథం తో ఆరోగ్య సేవలు అందించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.ఆర్.రాజమౌళి, డా. బి. శ్రీరాములు, డా. కె. వి. సుధాకర్ రెడ్డి, వైద్యాధికారులు డా.శ్రవణ్ కుమార్, డా. ఉదయ్, ఆశ నోడల్ సూపర్వైజర్ లు, ఎ . ఎన్.ఎం.లు ఆశలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 7 (ప్రజాజ్యోతి)



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది సిరిసిల్లలోని పురవీధుల గుండా రథం తిరుగుతూ వెంకటేశ్వర వాహనం ముందుకెళ్లింది కలియుగ వైకుంఠ దేవుడు శ్రీనివాసుని రథోత్సవం చూడటానికి లక్షలాది భక్తులు పురవీధుల్లో వేచి చూశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లా ప్రముఖ న్యాయవాది చెక్కిళ్ల మహేష్ గౌడ్ మరియు పట్టణ పుర ప్రముఖులు ఇట్టి కార్యక్రమానికి హాజరయ్యారు. పురవీధుల గుండా రథోత్సవం జరుగుతున్నప్పుడు భక్తుల నోట గోవింద నామస్మరణలతో సిరిసిల్ల పురవీధులు మారుమోగాయి.

# ఆపన్న హస్తం అందించండి

ముస్తాబాద్ అక్టోబర్ 7(ప్రజాజ్యోతి):



రాజన్న సిరిసిల్ల జిల్లా చిప్పలపల్లి గ్రామానికి చెందిన కుమ్మట రాజయ్య గ్రామం చిప్పలపల్లి అను అతడు అనారోగ్యం కారణంగా కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ లో చూపించడం జరిగింది పరిస్థితి కొంచెం సీరియస్ గా ఉంది లివర్, కిడ్నీలు బాగా డ్యామేజ్ అయినయి అని చెప్పినారు మంచిగా అవుతాడు కాని ట్రీట్మెంట్ కు చాలా ఖర్చు అవుతాదని చెప్తున్నారు మేము ముగ్గురు ఆడపిల్లలము మా నాన్న రోజువారీ కూలి పని చేసుకుంటూ మమ్మల్ని పోషిస్తూ చదివిస్తున్నాడు అలాంటి మా నాన్న ఇలాంటి పరిస్థితిలో ఉన్నాడు దయచేసి మా నాన్న వైద్య ఖర్చులకు మీకు తోచిన ఆర్థిక సహాయం ఈ కింది ఫోన్ నంబర్ కు 7095254882 పంపించి మా నాన్నను బ్రతికించగలరని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాము

# ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను పంచిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్ 7:

ఈ రోజు కొత్తపల్లి గోరి మండలంలోని విజ్జయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ఓటు అంటూ వచ్చే వారికి బాకీ కార్డు చూపి వీటి సంగతేంటి అంటూ ప్రశ్నించాలని కోరిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు.వారి వెంట కొత్తపల్లి గోరి మండలంలోని విజ్జయపల్లె బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ దే

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

టేకుమట్ల అక్టోబర్ 7 ప్రజాజ్యోతి న్యూస్:

మండలంలోని రామకృష్ణాపూర్(టీ), కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడగాని నవీన్,టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఖా దోఖా కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోటగిరిసతీష్‌గౌడ్.పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం, నియోజక వర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబం ప్రజలను మోసం చేస్తూ అక్రమంగా ప్రజా సంపాదనదోచుకున్నారు.పదెల్ల పాలనలో రాష్ట్ర సంక్షేమాన్ని మరిచి ప్రకృతి సంపదను,ప్రజా సంపదను అందిన కాడికి దోచుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రజలు చిత్తుగాఓడిస్తే,బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులకు వడ్డీలను కడుతూ,మరో పక్క ప్రజాసంక్షేమాన్ని కొనసాగిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకి ఇచ్చి అమలు చేయకుండా మరచిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు కాంగ్రెస్ నాయకులతో కలిసి వివరించారు.

# హైకోర్టు తీర్పుపై ఉత్కంఠ

## బీసీ రిజర్వేషన్ల భవితవ్యం నేడు తేలనుంది

కరీంనగర్, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా రేపటినుంచి నోటిఫికేషన్ వెలువడనుంది. అయితే బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు నేడు (అక్టోబర్ 8) వెలువరించబోయే తీర్పు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ తీర్పు ఆధారంగానే స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల కేటాయింపు అమల్లో ఉంటుందా లేక మార్పులు వస్తాయా అన్న అనుమానం అందరిలోనూ నెలకొంది.

**బీసీ రిజర్వేషన్లపై కీలక మలుపు**

తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం రాజకీయ వర్గాలలో పెద్ద చర్చనీయాంశమైంది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సిరిసిల్ల జిల్లాకు చెందిన వంగ గోపాల్ రెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, సుప్రీం కోర్టు హైకోర్టు నిర్ణయానికే వదిలిపెట్టింది. దీంతో నేడు వెలువడే తీర్పే కీలకం కానుంది.

**రాజకీయ వర్గాల్లో ఎక్సైట్‌మెంట్**

ఈ తీర్పు ఎలా వస్తుందన్న అంచనాలతో అన్ని పార్టీలు – కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు తమ వ్యూహాలను సవరించుకుంటున్నాయి. ఇప్పటికే పార్టీలు జిల్లా స్థాయి సమావేశాలు జరిపి, రిజర్వేషన్ల ప్రకారం ఆశావహుల జాబితాలను సిద్ధం చేయాలని నేతలకు సూచించాయి. హైకోర్టు తీర్పు అనుకూలంగా వస్తే ప్రస్తుత కేటాయింపులు యథాతథంగా కొనసాగుతాయి. ప్రతికూలంగా వస్తే మార్పులు తప్పవు.

**ఉమ్మడి జిల్లాలో బీసీలకు ప్రాధాన్యం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల్లో మొత్తం 60 జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు ఉన్నాయి. వీటిలో 27 స్థానాలు బీసీలకు రిజర్వు అయ్యాయి. కరీంనగర్ జిల్లా 15 మండలాల్లో 6 స్థానాలు, బీసీలకు జగిత్యాల జిల్లా 20 మండలాల్లో 9 స్థానాలు, పెద్దపల్లి జిల్లా 13 మండలాల్లో 6 స్థానాలు,రాజన్న సిరిసిల్ల జిల్లా 12 మండలాల్లో 5 స్థానాలు బీసీలకు కేటాయింపు అంతేకాదు, జెడ్పీ చైర్మన్ పదవుల కేటాయింపులోనూ బీసీలకు ప్రాధాన్యం దక్కింది. కరీంనగర్ జిల్లా జెడ్పీ చైర్మన్ పదవి బీసీ జనరల్‌కు రిజర్వు కాగా, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో జనరల్ మహిళకు కేటాయించారు.

**ప్రజలలోనూ ఉత్కంఠ**

పార్టీలతో పాటు బీసీ వర్గాలకు చెందిన ప్రజలు, ఆశావహ అభ్యర్థులు కూడా తీర్పుపై కన్నేసి ఉన్నారు. బీసీ రిజర్వేషన్లు కొనసాగితే రాజకీయ అవకాశాలు మరింత విస్తరించనున్నాయి. లేకపోతే సమీకరణాలు పూర్తిగా మారిపోవచ్చు.

**ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం**

ఇక ఎన్నికల యంత్రాంగం మాత్రం సిద్ధంగా ఉంది. షెడ్యూల్ ప్రకారం రేపు నోటిఫికేషన్ వెలువడనుండగా, హైకోర్టు తీర్పు వల్ల మార్పులు వస్తే కొత్త పరిస్థితులకు తగ్గట్టుగా ఎన్నికల ప్రక్రియలో సవరణలు జరగవలసి ఉంటుంది.

## రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు

# కోలపాక బిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ

**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 7:

రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కోలెపాక బిక్షపతి ఆధ్వర్యంలో హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ప్రారంభించుటకు ముఖ్యఅతిథిగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూరేగొండ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి 22 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని చెప్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అర్థం అయ్యేలా కాంగ్రెస్ బాకీ కార్డు ని వివరిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెంప చెల్లుమనేలా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తమ వెంట ఉండి రేగొండ మెయిన్ రోడ్డు మరియు రావులపల్లి ల్లో ప్రజలను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు హింగే మహేందర్ జీ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి,బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కొడవటంచ ఆలయ మాజీ చైర్మన్ మాదాడి కరుణాకర్ రెడ్డి,సీనియార్ నాయకులు పగడాల ఐలయ్య, రమణయ్య,మేకల ఐలయ్య,మాజీ ఉపసర్పంచి దుంపేటి పోషలు, బిఆర్ఎస్ టౌన్ ఉపాధ్యక్షులు మేకల రాజు, కల్లెం రవి, బుచ్చిరెడ్డి, చల్ల అశోక్,పాలకుర్తి శ్రీను,రేగొండ సీనియర్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, గోగుల చంద్రకర్ రెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, ఏనుగు లింగారెడ్డి,పెద్దంపల్లి మాజీసర్పంచ్ పసుల రత్నాకర్, మైస సృజన్,యూత్ నాయకులు తడక శ్రీకాంత్, రేగొండ టౌన్ యూత్ అధ్యక్షుడు మాడగాని నరేష్, కేటీఆర్ సేన అధ్యక్షులు ఎడ్ల అనుషరెడ్డి,ఎడ్ల గణేష్ రెడ్డి, గజ్జెల రమ కృష్ణ,మైస గణపతి, గడ్డం టింకు, మైస జగదీశ్, గజ్జెల రాకేష్,రొంటాల ప్రశాంత్, కిరణ్,నర్ర విజేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల అక్టోబర్ 7 ప్రజాజ్యోతి న్యూస్:

మండలంలోని రాఘవరెడ్డిపేట కాంగ్రెస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బోనగిరి తిరుపతి తండ్రి బోనగిరి రాజయ్య, ఇటీవలమరణించగా.వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి మండలం ముఖ్య నాయకుల సహకారంతో 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే దుబ్యాల గ్రామానికి చెందిన గుండెబోయిన కనకమ్మ మరణించగా వారి కుటుంబాన్ని మరియు బిల్లకంటి సుగుణమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్. ఈ కార్యక్రమంలో,బ్లాక్ ఉపాధ్యక్షుడు నాంపెల్లివీరేశం, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య,మాజీ జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్,సీనియర్‌నాయకులుతోట గట్టయ.కత్తి సంపత్.దొంతుల శ్రీనివాస్,పోలుదాసరి రాజేశం,సంగిరవి,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,గ్రామశాఖ అధ్యక్షులు బిక్కినేని సంపత్ రావు, పాల్గొన్నారు.

# రాజాపూర్ లో సింగరేణి విస్తరణపై జాయింట్ సర్వే

## - హైకోర్టు ఆదేశాలతో విచారణ చేపట్టిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్



రామగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) : హైకోర్టు ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామ శివారులో సింగరేణి సంస్థ ఓసీపీ-2 విస్తరణ వివాదాస్పద భూములపై ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ బి. శ్రీరాములు విచారణ చేపట్టారు. సింగరేణి యాజమాన్యం సర్వే నం.206లో 88-20 ఎకరాల భూములను స్వాధీనం చేసుకునేందుకు అవార్డు పాస్ చేయగా, భూములకు మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తూ, అదే సర్వే నంబరులో ఉన్న 64 ఇండ్లకు పరిహారం ఇవ్వకుండానే కూల్చివేతకు సిద్ధమవుతోందని గ్రామస్తులు ఆరోపిస్తూ, హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కోర్టు నోటీసులు జారీ చేయడంతో అధికారులు పరిశీలనకు దిగారు. ఈ సందర్భంగా ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ బి.శ్రీరాములు, రామగిరి తహసీల్దార్ సుమన్, సింగరేణి ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, ఆర్ఐ రవిశంకర్, సర్వేయర్ రాధికాలు సంయుక్తంగా జాయింట్ సర్వే నిర్వహించారు. సర్వే సందర్భంగా గ్రామస్తులు పరిహారం చెల్లించకుండా తమ ఇళ్లను కూల్చివేయాలన్న సింగరేణి యాజమాన్యం చర్యలను వ్యతిరేకిస్తూ, నివాస గృహాలకు కూడా సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం నిజానిజాలు నిర్ధారించి, అధికారులు నివేదిక సిద్ధం చేయనున్నట్లు సమాచారం.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## - ఎస్వోటు జీఎం రామ్మోహన్

రామగిరి, అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి) : క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఎస్వోటు జీఎం ఎం.రామ్మోహన్ సూచించారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పరిధిలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఓసీ-1, ఓసీ-2, ఏఎల్పీ జట్ల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన రామ్మోహన్ మాట్లాడుతూ ఉద్యోగులు శారీరక, మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లోపాల్గొనాలని,సాధనతో నైపుణ్యం పెంపొందించుకోవాలని,



రీజినల్ మరియు కంపెనీ స్థాయి పోటీలలో ఏరియా ప్రతిష్టను నిలబెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కే.వీ.ఎన్.రెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, పర్సనల్ అధికారి బి.సుదర్శనం, కార్యదర్శి సాయి స్వరూప్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

## 2022-2025 విద్యార్థులకు డిగ్రీ పట్టాల ప్రధానం

వేములవాడ, అక్టోబర్ 7, (ప్రజాజ్యోతి): వేములవాడ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-2025 విద్యా సంవత్సరములో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీలను ప్రదానము చేశారు. ఇట్టి కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పి ప్రభాకర చారి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధులుగా సెస్ డీఈ ఎం రామసుబ్బారెడ్డి, సెస్ ఏడీఈ ఎస్ రమేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత స్థితిలో రాణిస్తారని, ర్యాంకుల పట్ల దృష్టిపెడుతూ, విషయపరిజ్ఞానాన్ని సంపాదించి భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రావాలని తెలిపారు. అనంతరం విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజగోపాల్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యర్థులకు కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి రిటైర్డ్ ఎంఈఓ భాగ్యనగర్ ప్రభాకర్ పెద్దపల్లి గారి జ్ఞాపకార్థం కళాశాలలో "భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ




అవార్డు" ను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగములో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి 10,000 రూపాయలు బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో శాఖాధిపతులు మాణిక్యం, రవీందర్, శంకరయ్య, విష్ణుకుమార్, శరణ్య, అస్మబుస్ర, కార్యాలయ పర్యవేక్షణ అధికారి మంజుల, ఉపన్యాసకులు, కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు




సుల్తానాబాద్ అక్టోబర్ 7(ప్రజాజ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఈ కార్యక్రమంలో ఏఈ రాజకుమార్ వార్డు ఆఫీసర్ రమేష్ వినాయక్ సాయి శ్రీనివాస్ అకౌంటెంట్ అశ్విని తోపాటు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు

# ఎంఈఓ కు డాక్టరేట్



కొనరావుపేట: అక్టోబర్.08(ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మురళి నాయక్ చేసిన సేవలను గుర్తించిన భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు ఈ క్రమంలో విద్యాశాఖలో ఆయన చేసిన సేవలను లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును యూనివర్సిటీ డీన్ కే ఎం ఎం స్వామి అందజేశారు మురళి నాయక్ మాట్లాడుతూ తన జీవితంలో ఇదొక అరుదైన సందర్భంగా అని తనకు లభించిన ఇదొక అరుదైన సందర్భంగా అని తనకు లభించిన ఈ గౌరవ డాక్టరేట్ను తన తల్లిదండ్రులు భవిష్యత్తును ఇచ్చిన సోదరుడికి అంకితమిస్తున్నట్లు వివరించారు డాక్టరేట్ పొందిన ఎంఈఓ మురళి నాయక్ ను ధర్మారం పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు అలాగే అగ్రహారం దేవస్థానం మాజీ ధర్మకర్త సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా కొలనూరు సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ రావు ఓసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జగిడి బాపురెడ్డి అభినందించారు.

# వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధునికి అంత్యక్రియలు

తంగళ్లపల్లి, అక్టోబర్ 7:(ప్రజా జ్యోతి): వేములవాడకు ఎక్కడినుండి వచ్చాడో తెలియని రామేశం అనే వృద్ధుడు



పక్షవాతం కారణంగా కళ్ళు, కుడిచేయి పనిచేయక రోడ్డుపై దినస్థితిలో ఉండగా, వేములవాడ పోలీసులు అతడిని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రిలో చేర్పించగా ,సేవలు అందించేవారు లేకపోవడంతో ఆస్పత్రి వారు జిల్లా సంక్షేమ అధికారి కి సమాచారం అందించగా, 7 నెలల క్రితం తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని అమ్మా అనాధ వృద్ధాశ్రమం లో వృద్ధుడిని చేర్పించి సేవలు అందించడం జరిగింది. తేదీ 7 న మంగళవారం ఉదయం వృద్ధుడు అనారోగ్యంతో సహజ మరణం చెందారు. ఆయనకు బంధువులు ఎవరు లేకపోవడంతో తంగళ్లపల్లి పోలీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఏరియా ఆస్పత్రి, ఎంపీడీవో మరియు గ్రామ కార్యదర్శి కి సమాచారం అందించారు. అనంతరం అమ్మా అనాధ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో గడ్డం తిరుమల శ్రీనివాస్ నేతృత్వంలో వృద్ధునికి దహన సంస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం కృష్ణవంశీ, దిలీప్ కుమార్, గడ్డం పురుషోత్తం, కనకమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళపై హత్యాయత్నం

## వ్యక్తిని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత ఎల్లారెడ్డిపేట లో ఈ సంఘటన

ఎల్లారెడ్డిపేట క్టోబర్ 7 (ప్రజాజ్యోతి ):ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని



పాత బస్టాండ్ ప్రాంతంలోని మెయిన్ రోడ్డు లో గల ఇంటిలో గీత అనే అమ్మాయినికథనం ప్రకారం సిరిసిల్ల చెందిన దుండగులు చంపే ప్రయత్నం చేయగా బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు ఇద్దరూ నిందితుల నుంచి ఒకరిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. గీత ఇంట్లో ఒంటరి గా ఉన్న సమయంలో దుండగులు ఈ సంఘటనకు పాల్పడ్డారని ఆమెతో ఒకరు మాట్లాడుతూ ఒకరు గొంతు నలమి ప్రయత్నం చేశారు . మహిళా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు రక్షించారని అనంతరం పోలీసులకు అప్పగించారు. పోలీసు కేసు నమోదు చేశారు.